ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2030 నాటికి భారత్-యుకే ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.

2. క్రీడాకారులకు మౌలిక వసతులు , ఆధునిక శిక్షణ సౌకర్యాలు , మెరుగైన అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

3. ఢిల్లీలో నిరసనలు , ప్రదర్శనల జాబితా నుంచి జంతర్ మంతర్ ను తొలగించి కొత్తగా మూడు ప్రదేశాలను ఖరారు చేస్తూ ఢిల్లీ పోలీసులు ఉత్తర్వులు జారీ చేశారు.

4. అమెరికన్ ఆర్థికవేత్తలు రాబర్ట్ ఇ. హాల్ , మైఖేల్ ఉడ్‌ఫోర్డ్ లు సంయుక్తంగా ఈ సంవత్సరం ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు.

**REV GOYAL - INDIA UK**

2030 నాటికి భారత్-యుకే ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 16వ భారత్-యుకే సంయుక్త ఆర్థిక , వాణిజ్య కమిటీ సమావేశంలో గోయల్ మాట్లాడుతూ... నిరంతర సంప్రదింపులు , బలమైన వ్యవస్థగత యంత్రాంగాలు , మెరుగైన సహకారం ద్వారా ఉభయ దేశాల ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. ఇది ఇరు దేశాల వ్యాపార వర్గాలకు నూతన అవకాశాలను సృష్టిస్తుందని పేర్కొన్నారు. భారత్-యుకే సమగ్ర ఆర్థిక , వాణిజ్య ఒప్పందం ద్వారా లభించిన అవకాశాలను వాడుకుని, వాణిజ్యాన్ని, పెట్టుబడులను విస్తృతం చేయాలని, నూతన ఉద్యోగాలను సృష్టించాలని కోరారు. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతులకు బ్రిటన్ మార్కెట్లో సుంకా లు లేని ప్రవేశం లభిస్తుందని తెలిపారు. భారత్ నుండి స్మార్ట్‌ఫోన్లు, ఫార్మాస్యూటికల్స్, ఆభరణాలు, వస్త్రాలు ఎగుమతి అవుతుండగా... బ్రిటన్ నుండి పెట్రోలియం ఉత్పత్తులు , ఎలక్ట్రానిక్స్ దిగుమతులకు మంచి అవకాశాలు ఉన్నాయని పియూష్ గోయల్ వివరించారు.

NSD

**DEFENCE-MINISTER-FELICITATES-ATHLETE**

జపాన్‌లో ముగిసిన ఆసియా క్రీడలలో పతకాలు సాధించిన త్రివిధ దళాల క్రీడాకారులను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సత్కరించారు . ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... క్రీడాకారుల క్రమశిక్షణ , కృషితో పాటు టీమ్ స్పిరిట్‌ను కొనియాడారు. క్రీడా ప్రతిభను గుర్తించి , వారిని

తీర్చిదిద్దడంలో మిషన్ ఒలింపిక్ వింగ్ కోచ్‌లు , సహాయక సిబ్బంది అందించిన సేవలను కొనియాడారు.

Byte

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. దేశ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతులు, ఆధునిక శిక్షణ సౌకర్యాలు , క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులు, శిక్షకులు మరింత ఏకాగ్రతతో కృషి చేయాలని రక్షణ మంత్రి పిలుపునిచ్చారు.

NSD

**SHAH-BIMSTEC**

న్యూఢిల్లీలో రేపు జరిగే మొట్టమొదటి బిమ్‌స్టెక్ దేశాల హోంమంత్రుల సమావేశానికి హాజరవుతున్న ప్రతినిధుల బృందాలకు , మంత్రులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాదర స్వాగతం పలికారు. ఉగ్రవాదం, సరిహద్దుల దాటి జరిగే నేరాలు , మాదకద్రవ్యాల అక్రమ రవాణా , తీవ్రవాదం, ఆర్థిక నేరాలు , సైబర్ ముప్పులను ఎదుర్కోవడంలో బిమ్‌స్టెక్ దేశాల ఉమ్మడి సంకల్పాన్ని ఈ సమావేశం ప్రతిబింబిస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. బలమైన సమన్వయంతో మరింత సురక్షితమైన, పటిష్ట బిమ్‌స్టెక్ ప్రాంతాన్ని నిర్మించడానికి అన్ని దేశాలు కట్టుబడి ఉన్నాయని అమిత్ షా స్పష్టం చేశారు.

NSD

**GOVT-DRAFT NATIONAL STEEL POLICY**

కేంద్ర ప్రభుత్వం 'జాతీయ ఉక్కు విధానం - విజన్ 2047 ' ముసాయిదాను సిద్ధం చేసింది. ప్రపంచస్థాయి పోటీ తత్వాన్ని తట్టుకునేలా.. సాంకేతికంగా పురోగమించే , పర్యావరణ రహిత , సమర్ధవంతమైన ఉక్కు రంగాన్ని తీర్చిదిద్దడమే ఈ విధానం ప్రధాన లక్ష్యం. దేశీయంగా పెరుగుతున్న ఉక్కు అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయంగా భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఈ విధానం దోహదపడుతుంది. ప్రస్తుతం మనదేశంలో తలసరి ఉక్కు వినియోగం 116 కిలో గ్రాములుగా ఉండగా , 2047 నాటికి దీనిని 302 కిలోగ్రాములకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

NSD

**PM-25-YEARS---FDI-POLICY**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. 'జన్ సేవా సే దేశ్ సేవా ' అనే నినాదంతో , అంకితభావంతో ప్రధానమంత్రి తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. సేవ , సుపరిపాలన అనే మార్గదర్శకత్వంతో, 2047 నాటికి 'వికసిత్ భారత్ ' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. సమ్మిళిత అభివృద్ధి , సామాజిక సాధికారత ద్వారా ఈ నిబద్ధత ప్రజల జీవితాలను మారుస్తోంది . గత దశాబ్ద కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానంలో పెద్దఎత్తున సంస్కరణలు వచ్చాయి. దేశంలోకి విదేశీ పెట్టుబడులను మరింతగా ఆకర్షించడానికి ప్రభుత్వం రంగాలవారీగా నిబంధనలను సరళీకృతం చేసింది. రక్షణ , టెలికాం, బీమా, అంతరిక్షం వంటి కీలక రంగాలలో ఎఫ్‌డీఐ నిబంధనలను ప్రభుత్వం క్రమంగా సడలించింది. రక్షణ రంగంలో 74 శాతం వరకు , టెలికాం, బీమా, అంతరిక్ష

రంగాలలో 100 శాతం వరకు విదేశీ పెట్టుబడులకు అనుమతి ఉంది. 2014 నుంచి 2025 మధ్య కాలంలో భారతదేశం రికార్డు స్థాయిలో 748 బిలియన్ US డాలర్లకు పైగా ఎఫ్‌డీఐలు వచ్చాయి. మన దేశంలో పెట్టుబడులు పెడుతున్న దేశాల సంఖ్య 89 నుంచి 112కి పెరిగింది.

NSD

**DELHI POLICE - PROTEST SITE**

ఢిల్లీలో నిరసనలు , ప్రదర్శనల నిర్వహణకు కొత్తగా మూడు ప్రదేశాలను ఢిల్లీ పోలీసులు ఖరారు చేశారు. రామ్‌లీలా మైదానం , బురారీ మైదానం , తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్‌లో ఇకపై ఆందోళనలకు అనుమతి ఉంటుంది. అదే సమయంలో జంతర్ మంతర్‌ను నిరసన ప్రదేశాల జాబితా నుంచి తొలగించినట్లు పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ ఉత్తర్వుల్లో ప్రకటించారు. పౌరుల నిరసన హక్కుకు తగిన ప్రత్యామ్నాయ వేదికలను గుర్తించేందుకు కేంద్ర హోంశాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగా జంతర్ మంతర్‌ను జాబితా నుంచి తొలగించారు.

NSD

**DILLI-DIALOGUE—GOYAL**

దేశ అభివృద్ధిలో యువత కొత్త ఆలోచనలతో , వినూత్న ఆవిష్కరణలతో, బలమైన లక్ష్యంతో భాగస్వాము లు కావాలని కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'ఢిల్లీ డైలాగ్ 2026' సదస్సులో ఆయన ప్రసంగి స్తూ... ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ , భారత్ మాత్రం ఆశ్చర్యకరమైన వృద్ధిని , పటిష్టతను కనబరుస్తోందని అన్నారు. అనేక దేశాలు వృద్ధాప్య జనాభాతో

సతమతమవుతుంటే, భారత్‌లో జనాభా సగటు వయసు 30 సంవత్సరాల లోపే ఉందని, రాబోయే మూడు దశాబ్దాల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

BYTE

యువత శక్తి సామర్థ్యాలపై , వారి ఆకాంక్షలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని మంత్రి పేర్కొన్నారు.

NSD

**SC-FIRECRACKERS**

దేశ రాజధాని న్యూఢిల్లో ప్రాంతంలో వాయు కాలుష్య నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం ఆంక్షలు విధించడం కంటే , ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని న్యాయ స్థానం అభిప్రాయపడింది. ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీయకుండా , పర్యావరణ పరిరక్షణలో సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమల్యా బాగ్చి , జస్టిస్ వి మొహాన్ లు స్పష్టం చే శారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని , టపాసుల వినియోగాన్ని పరిమిత సమయానికే కుదించాలని , ప్రజలందరూ స్వచ్ఛందంగా దీనికి సహకరించాలని కోర్టు విజ్ఞప్తి చేసింది. వాయు , శబ్ద కాలుష్యాల వల్ల జరిగే నష్టాలపై విస్తృతంగా ప్రచార సామాగ్రిని ముద్రించి అవగాహన కల్పించాలని సూచించింది. అదేవిధంగా , మార్కెట్లో కాలుష్యాన్ని ఎక్కువగా వెదజల్లే టపాసుల విక్రయాలను నియంత్రించి , తక్కువ హానికరమైన రకాలను మాత్రమే అనుమతించే అంశాన్ని పరిశీలించాలని

సూచించింది. కాగా తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈనెల 15వ తేదీకి వాయిదా వేసింది.

NSD

**NOBEL-PRIZE-ECONOMICS**

ఈ సంవత్సరం ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అమెరికన్ ఆర్థికవేత్తలు రాబర్ట్ ఇ. హాల్ , మైఖేల్ ఉడ్‌ఫోర్డ్‌లు సంయుక్తంగా గెలుచుకున్నారు. ఆర్థిక వ్యవస్థల్లో వచ్చే హెచ్చుతగ్గులను అదుపు చేస్తూ , స్థిరత్వాన్ని సాధించేందుకు ఉపయోగపడే ఆర్థ శాస్త్ర నమూనాలను రూపొందించినందుకు గానూ వీరిద్దరికీ ఈ పురస్కారం లభించింది. కేంద్ర బ్యాంకులు , ప్రభుత్వాలు అనుసరించే ఆర్థిక , ద్రవ్య విధానాలకు వీరి పరిశోధనలు బలమైన పునాదిగా నిలిచాయని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. భవిష్యత్తు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గృహాలు , వ్యాపార సంస్థలు- ఖర్చులు , పొదుపు, పెట్టుబడులు, ధరల నిర్ణయాలు ఎలా తీసుకుంటాయో తెలియ చెసే నమూనాలను వీరు అభివృద్ధి చేశారు.

NSD

**CENTRE - CLINIC DISPLAY RATES**

వైద్య సేవల ధరల విషయంలో మరింత పారదర్శకతను తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆసుపత్రులు, క్లినిక్‌లు తాము అందించే వైద్య సేవలు, సదుపాయాలకు వసూలు చేసే ధరలను అందరికీ కనిపించేలా స్పష్టంగా ప్రదర్శించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ లేఖ రాశారు. చికిత్స ఖర్చులను రోగులు ముందే అంచనా వేసుకోవడానికి, బిల్లుల వివాదాలను నివారించడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

NSD

**NHRC-33rd-FOUNDATION-DAY**

జాతీయ మానవ హక్కుల కమిషన్  **NHRC** 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈరోజు న్యూఢిల్లీలో ఘనంగా జరిగాయి. ఉత్పన్నమవుతున్న సాంకేతిక సవాళ్ల నేపథ్యంలో మానవ హక్కుల పరిరక్షణను మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను కమీషన్ ఈ సంధర్భంగా స్పష్టం చేసింది.

NSD

**SANJIO EP-1 12/10/2026**

**REV GOYAL - INDIA UK**

Commerce and Industry Minister Piyush Goyal has called for doubling India-UK Bilateral trade by 2030. Mr Goyal said this while addressing the JETCO Business Plenary under the 16th Session of the India-UK Joint Economic and Trade Committee (JETCO) in New Delhi today. Mr Goyal reaffirmed India’s commitment to deepening India-UK economic cooperation through sustained engagement, stronger institutional mechanisms, and enhanced collaboration. He said, this will unlock new opportunities for businesses in both countries.

The Minister called upon businesses in India and the United Kingdom to translate the opportunities created by the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA) into expanded trade, investment, partnerships and job creation. Mr Goyal said CETA marks a major milestone in the economic partnership between the two countries, providing zero-duty access in the United Kingdom market for most Indian exports while opening up significant opportunities for UK exporters across sectors. He said the wide-ranging CETA had opened up numerous opportunities to expand trade, encourage new exporters and introduce new product lines.

Highlighting the existing trade complementarities, Mr Goyal noted that India was a major exporter of smartphones, pharmaceutical products, jewellery, textiles, leather goods, rice and certain agricultural products, iron and non-alloy steel, machinery parts and auto components. On the UK side, he identified potential in the supply of products across the petroleum value chain, technology products in electronics and electrical equipment, medicaments and motor cars.

<><>DIPENDRA/1826

**SANJIO EP-I 12-10-2026**
**SHAH-BIMSTEC**

As India hosts the First BIMSTEC Home Ministers' Meeting in New Delhi tomorrow, Home Minister Amit Shah has welcomed all the participating Home Ministers and member state delegations. In a social media post, Mr Shah said that the meeting underscores the shared resolve of BIMSTEC countries to combat terrorism, transnational organized crime, narcotics radicalization, trafficking, illicit financial flows, and cyber threats. He noted that the nations remain committed to building a safer, stronger, and more secure BIMSTEC region through decisive coordination.

**<<<>>> PRIYA/1810HRS**

**SANJIO DP-I 12.10.2026**
**DEFENCE MINISTER- FELICITATES ATHLETES**

Defence Minister Rajnath Singh today felicitated sportspersons from the three Services for winning 27 medals at the recently concluded Asian Games in Japan. The athletes won six gold, eleven silver and ten bronze medals, contributing significantly to India's overall tally of 85 medals andfourth-place finish. Addressing the athletes, Mr Singh praised their discipline,hard work and team spirit. He lauded the Mission Olympic Wing, coaches andsupport staff for their role in identifying and nurturing sporting talent.

**BYTE- RAJNATH SINGH**

Defence Minister reiterated Prime Minister Narendra Modi-led Government's commitment to strengthening India's sporting ecosystem, with sustained focus on infrastructure, modern training facilities and better opportunities for athletes. The Defence Minister also urged the athletes and trainers to adopt a focused approach towards the 2028 Los Angeles Olympics, expressing confidence that the Services would deliver an even stronger performance.

**<><>NARGIS/1529**

**SANJIO EP-I 12-10-2026**
**GOVT-DRAFT NATIONAL STEEL POLICY (ATTN MM)**

The Government has the draft National Steel Policy - Vision 2047,

which provides long-term policy framework to build a globally competitive, technologically advanced, environmentally sustainable and resource-efficient steel sector. The Policy aims to meet the country's growing steel requirements, while strengthening India's position in the global steel industry. The policy projects the country's per capita steel consumption rising to 302 kilogram from the current 116 kilogram, while India's crude steel production has already increased from 89 million tonnes in 2014-15 to 170 million tonnes in 2025-26. The Policy also projects an increase in the country's steel exports to 45 MT by 2047. Further, it says that India aims a near threefold expansion in crude steelmaking capacity to 604 million tonnes by 2047 and raise finished steel demand to 505 million tonnes.

The draft Policy focuses on promoting greater use of steel in infrastructure, housing, transportation, renewable energy, and emerging manufacturing sectors. It also places emphasis on cleaner steel production, seeking to lower average emissions intensity from 2.54 tonnes of carbon dioxide per tonne of crude steel to 1.54 tonnes by 2047 through measures including greater energy efficiency, renewable electricity, increased scrap use and hydrogen-based steelmaking. Furthermore, the policy proposes strengthening domestic capabilities in specialty and high-value steel, developing steel scrap collection and recycling systems, and promoting indigenous manufacturing of steelmaking technology and equipment.

The policy identifies artificial intelligence, automation and digital technologies as tools to improve productivity, quality and resource efficiency. The proposed framework aims to guide the steel sector's development through 2047, with implementation requiring coordinated efforts by the Centre, state governments, industry and other stakeholders.

**<<<>>> PRIYA/ANAND/1539HRS**

**GAURAV DP-I 12.10.2026**

**DELHI POLICE - PROTEST SITE**

Delhi Police has designated three new venues for protests and demonstrations: Ramlila Ground, Burari Ground, and CBD Ground in East Delhi. In an order, Delhi Police Commissioner Anurag Kumar announced that Jantar Mantar has been de-notified as a designated protest site. The Union Home Ministry had constituted a committee to identify suitable alternative venues to ensure citizens' right to organize protests and

demonstrations. Based on the committee's recommendations, Jantar Mantar has been removed from the list of designated protest sites. Delhi Police said detailed and revised Standard Operating Procedures (SOPs) for organizing protests and demonstrations at the three newly designated venues would be issued separately.

**<><>DIPENDRA/1342**

**GAURAV DP-I 12.10.2026**

**CENTRE - CLINIC DISPLAY RATES**

Centre has urged all States and Union Territories to ensure the prominent display of rates charged for services and facilities offered by Clinical Establishments. The move aims to empower patients to make informed healthcare decisions, prevent billing-related disputes and strengthen trust in healthcare services. Union Health Secretary Punya Salila Srivastava has written a letter to the Chief Secretaries of all States and UTs in this regard. Emphasising the importance of transparency in healthcare pricing, Ms Srivastava noted that the conspicuous display of rates will help patients and their families to understand the likely cost of treatment, make informed healthcare decisions and plan their medical expenditure. The States have also been urged to facilitate transparent display of package rates for international patients visiting India on Medical and Ayush Visas. The initiative reinforces the Central Government's commitment to making healthcare delivery more transparent, accountable and responsive to patients' needs, ensuring that access to clear information on healthcare charges becomes an integral part of patient-centric care.

**<><>DIPENDRA/1328**

**SANJIO EP-II 12.10.2026**

**NOBEL PRIZE ECONOMICS**

The 2026 Nobel Prize in Economics has been awarded to American economists Robert E. Hall and Michael Woodford for developing macroeconomic models that help policymakers stabilise economies during booms and recessions. The Royal Swedish Academy of Sciences said their work has strengthened the theoretical basis for fiscal and monetary policies and improved governments' and central banks' ability to respond to economic fluctuations. The Nobel Committee said, the economists developed models based on how households and businesses make

decisions about spending, saving, investment and pricing, taking future economic conditions into account. Their research has helped policymakers understand how government policies and central bank signals influence economic activity. The models are now widely used by central banks and governments around the world. Robert E. Hall is a professor at Stanford University, while Michael Woodford is a professor at Columbia University. The prize carries an award of 12 million Swedish kronor, which will be shared equally between the two laureates.

**<><><>PUNEET/IANS/1702HRS**

**SANJIO EP-I 12.10.2026**

**SC-FIRECRACKERS**

The Supreme Court today said that public awareness and voluntary participation would be more effective in addressing the problem of firecracker-induced air pollution in Delhi-NCR than imposing restrictive orders that could be difficult to enforce on the ground. A Bench of Chief Justice of India (CJI) Surya Kant and Justices Joymalya Bagchi and V Mohana said the apex court would not hurt religious sentiments but stressed the need for a balanced and practical approach to minimise the harmful effects of firecrackers. The Apex Court was hearing suo motu proceedings concerning air pollution in Delhi-NCR, including the use of firecrackers, crop residue burning and solid waste management. The CJI Kant-led Bench cautioned against passing restrictive orders without ensuring that they could be effectively implemented, observing that such directions were often perceived as coercive action. It further said that sufficient time was available to make an earnest appeal to people to celebrate Diwali while limiting the bursting of firecrackers to specified hours, as had been done previously. It also suggested publishing educational material explaining the harmful consequences of firecracker use and encouraging people to minimise bursting and restrict it to particular hours to prevent air and noise pollution. It further observed that authorities could consider regulating the availability of firecrackers in the market, allowing less harmful varieties while restricting the sale of those that cause greater pollution. The matter has been posted for further hearing on October 15.

**BISHAL/IANS/1657**